క్లుప్తంగా

అక్రమాలపై విచారణ జరిపించాలని వినతి

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరిలో తేజ సంఘ బంధం వీబీకే చేసిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని ఆ సంఘ బంధం సభ్యులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడారు. 12 ఏళ్లుగా తేజ సంఘ బంధం కింద ఉన్న 30 మహిళా సంఘాల నిర్వహణలో అనేక అక్రమాలకు పాల్పడుతూ మహిళా సభ్యులను మోసం చేశారని ఆరోపించారు. కొన్ని సంవత్సరాలుగా సంఘాలకు సంబంధించిన డబ్బులను తన సొంత అవసరాలకు వాడుకుంటూ తిరిగి జమ చేయలేదని ఆరోపించారు. వీబీకే చేసే అవినీతి అక్రమాలపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టాలని కోరారు. ఈ విషయంపై ఏపీఎం ఆనంద్‌ను వివరణ కోరగా.. అవినీతి జరిగినట్లు తేలితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వారిలో ఆర్.విజయ, సంతోష, ఉమ, శాంతమ్మ, ఎల్లమ్మ, సైదమ్మ, సుగుణమ్మ ఉన్నారు.

హైవే డీఈఈగా ధరావత్ బాలునాయక్



అర్వపల్లి : రోడ్లు, భవనాల శాఖ హైవే విభాగం డివిజన్ డీఈఈగా ధరావత్ బాలునాయక్ నియమితులయ్యారు. ఇక్కడ హైవే డీఈఈగా పనిచేసిన ప్రవీణ్‌రెడ్డి మంచిర్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. కాగా మంచిర్యాలలో డీఈఈగా పనిచేస్తున్న బాలునాయక్ ఇక్కడకు వచ్చారు. ప్రవీణ్‌రెడ్డి గత ఆరేళ్ల నుంచి ఇక్కడ డీఈఈగా పనిచేశారు.

ఇళ్ల స్థలాల సమస్య త్వరలో పరిష్కారం

అర్వపల్లి : అర్హులైన జర్నలిస్టులందరికీ త్వరలోనే ఇళ్ల స్థలాలు సాధించి తీరుతామని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షుడు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. అర్వపల్లిలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. అర్హత కలిగిన సీనియర్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చేలా పోరాడుతున్నట్లు చెప్పారు. ఆయన వెంట స్థానిక విలేకరులు సుధాకర్, బాలకిషన్, శ్రీనివాస్, ఉప్పలయ్య ఉన్నారు.

పశుసంపద సంరక్షణపై రైతులకు అవగాహన



లోయపల్లిలో గేదెలను పరిశీలిస్తున్న ఉమ్మడి జిల్లా ఈడీ శ్రీనివాస్‌రెడ్డి

అర్వపల్లి : పశుసంపదని పెంచడానికి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 250మంది గోపాలమిత్రలు రైతులకు సేవలందిస్తున్నారని పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి జిల్లా ఈడీ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని లోయపల్లి, జాజిరెడ్డిగూడెం, కొత్తపల్లి తదితర గ్రామాల్లో గోపాలమిత్రల సేవలను పరిశీలించారు. కృత్రిమ గర్భధారణ ద్వారా పెరుగుతున్న పశువులను పరిశీలించి రైతులతో మాట్లాడారు. నట్టల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, సీజనల్ వ్యాధులు, కృత్రిమ గర్భధారణ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ ఎల్.శ్రీనివాస్, గోపాలమిత్రలు ఆల్గాస్ లింగయ్య, సురేందర్, లక్ష్మయ్య, సైదులు, శ్రవణ్, లింగమూర్తి, లింగయ్య, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు పరామర్శ

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు పుట్ట శ్రీనివాస్‌గౌడ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులను డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ పరామర్శించారు. అనంతరం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కట్ల నాగార్జున, పేర్ల శ్రీధర్, గొర్ల అంజయ్య, మండాది శ్రీనివాస్‌గౌడ్, మామిడి రవి, శాంతయ్య, బూర కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత

కోదాడరూరల్ : మండలంలోని కాపుగల్లులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అదే పాఠశాల 1995 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు మంగళవారం పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి, విద్యుత్ ఏఈ జిల్లా శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు భయం వీడి ఆత్మస్థైర్యంతో పరీక్షకు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సుధాకర్, శ్రీనాథచారి, దేవరశెట్టి నాగేశ్వరరావు, లక్ష్మణరావు, శివయ్య, నరసింహారావు, శంభయ్య పాల్గొన్నారు.

రేపు బీఆర్‌ఎస్ సమావేశం

చిలుకూరు : మండలంలోని బేతవోలులో ఈ నెల 16వ తేదీన నిర్వహించబోయే బీఆర్‌ఎస్ ఆత్మీయ సమావేశానికి మండలంలోని కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొండా సైదయ్య కోరారు. మంగళవారం చిలుకూరులో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయాలని, వచ్చే ఎన్నికల్లో తిరిగి ఎమ్మెల్యేగా మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

ఆత్మ రక్షణకు కరాటే



కస్తూరిబాగాంధీ పాఠశాలలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

- పాఠశాలల్లో విద్యార్థులకు శిక్షణ
- స్వీయ రక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం

తిరుమలగిరి : మహిళలు, బాలికల రక్షణకు ఎన్ని చట్టాలున్నా వారిపై అగాయిత్యాలు మాత్రం తగ్గడం లేదు. ఈ క్రమంలోనే బాలికల స్వీయ రక్షణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు కరాటే శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించింది. రాణి లక్ష్మీబాయి ఆత్మ రక్ష ప్రశిక్షణ్ పేరుతో బాలికలకు కరాటే శిక్షణ తరగతులు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబాగాంధీ పాఠశాలలను గుర్తించారు. ఆ పాఠశాలల్లో విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించారు. తొలుత నెల రోజుల పాటే శిక్షణ అనుకున్నారు. కానీ మాస్టర్ల కొరత వల్ల ఎంపిక చేసిన పాఠశాలల్లో రోజు తప్పి రోజుగా క్లాసులు నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణలో బాలికలు ఆపద సమయాల్లో తమను తాము ఎలా రక్షించుకోవాలో మెళకువలు నేర్పుతున్నారు. ఇటువంటి ఆత్మ రక్షణ శిక్షణలను నిరంతరం కొనసాగిస్తే ఇంకా ఉపయోగంగా ఉంటుందని విద్యార్థులు అంటున్నారు.

శిక్షణ బాగుంది

స్కూల్‌లో ఇస్తున్న కరాటే శిక్షణ బాగుంది. పంచులు కొట్టడం, కొట్టిన వాటిని తప్పించుకోవడంలో మాస్టర్ ఎన్నో మెళకువలు నేర్పిస్తున్నారు. కరాటే క్లాసులు ప్రతిరోజూ ఉంటే బాగుంటుంది.

– ప్రసన్న, కేజీబీవీ, తిరుమలగిరి

కరాటే ఎంతో ఉపయోగం



కరాటే శిక్షణతో శారీరక ధృఢత్వం, ఆత్మ స్థైర్యం పెరుగుతుంది. ఈ శిక్షణలో పిల్లలు పూర్తిగా మెళకువలు నేర్చుకునే అవకాశం ఉంది. ఈ శిక్షణ ఎక్కువ రోజులు ఇస్తే విద్యార్థులకు ఉపయోగపడుతుంది. విద్యా శాఖ అధికారులు దీనిపై దృష్టి సారించాలి.

– రాముగౌడ్, కరాటే శిక్షకుడు

కరాటేతో ఆత్మ స్థైర్యం



బాలికల్లో ఆత్మ స్థైర్యం నింపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. అందులో భాగంగానే ప్రభుత్వం ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. విద్యార్థినులకు కరాటే శిక్షణ ఎంతో ఉపయోగపడుతుంది.

– ఐ.శాంతయ్య, ఎంఈఓ, తిరుమలగిరి

సీపీఆర్ విధానంపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రముఖ వైద్యుడు డాక్టర్ రామ్మూర్తి యాదవ్

సూర్యాపేట రూరల్ : విద్యార్థులు సీపీఆర్ విధానంపై అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ వైద్యుడు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. గాయత్రి నర్సింగ్ హోమ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం రాయినిగూడెంలోని వికాస్ ఫార్మసీ కాలేజీలో విద్యార్థులకు సీపీఆర్ విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మనిషి ఆకస్మాత్తుగా గుండె పోటుకు గురైనప్పుడు ఆరు నిమిషాల లోపల ఆక్సిజన్‌ను మెదడుకు చేరవేయడం కోసం సీపీఆర్‌ను నిమిషానికి 120 సార్లు చేయాలన్నారు. మనిషి పడిపోయిన వెంటనే చాతి మధ్యలో మన రెండు అరచేతులతో బలంగా అదమాలని, నోటి ద్వారా ఆక్సిజన్ పంపాలన్నారు. ఈ సమయంలో రక్త ప్రసరణ చాలా ముఖ్యమని, కనీసం 20శాతం రక్త ప్రసరణ జరిగినా మనిషి బతికే అవకాశం ఉందన్నారు. అనంతరం మనిషి నమూనా బొమ్మతో సీపీఆర్ చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రమేష్‌నాయక్, డాక్టర్ సంజయ్, మారె కిషోర్, నీలమ్మ, స్వరూపరాణి, వినయ్, లింగయ్య, అశోక్, శివ, షణ్ముఖి, శాంతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' శిబిరాల ప్రారంభం

తిరుమలగిరి : ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత కోరారు. మంగళవారం ఖోక్యానాయక్ తండాలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మల్లెల వందన, వైస్ ఎంపీపీ బొడ్డు సుజాత, సర్పంచ్ గుగులోతు తారమ్మ, సీహెచ్ఓ బిచ్చునాయక్, క్యాంపు వైద్యాధికారి సుజాతారాణి, లలిత, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, సరిత, ఎల్లేష్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : కంటి వెలుగు కార్యక్రమం పేదలకు వరమని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. మంగళవారం కోడూరు యూపీఎస్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, సర్పంచ్ గుయ్యని బాబు, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ చినపాక మణిరత్నం, సీహెచ్ఓ ఎల్. చరణ్, ఆప్తమాలజిస్ట్ ఏ. వేణు, ఏఎన్ఎం అనంతుల సరస్వతి పాల్గొన్నారు.



తిరుమలగిరి : ఖోక్యానాయక్ తండాలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్య యాదవ్ అన్నారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కోడూరు యూపీఎస్‌ను సందర్శించి రికార్డులు పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు గుండగాని సోమేష్‌గౌడ్, హెచ్‌ఎం ఆర్. ప్రభాకర్, ఎస్ఎంసీ చైర్మన్ దశరథ, ఉపాధ్యాయులు అశోక్, సాయిలు, రాము, మురళీకృష్ణ, స్థానిక నాయకులు నిద్ర సంతు, దేశగాని లింగస్వామి, మోహనాచారి, యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీపీ మన్నె రేణుక

గ్రామాల్లో పెండింగ్ పనులు పూర్తిచేయాలి

సూర్యాపేట రూరల్ : సూర్యాపేట మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు అధికారులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని ఇమాంపేట గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామంలోని స్కూల్‌లో మన ఊరు-మనబడి పనులను, గ్రామ నర్సరీని పరిశీలించి మాట్లాడారు. అనంతరం కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాముల ఉపేందర్, ఏపీఓ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి సునీల్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నపత్రాలు లీక్ చేసిన వారిని సస్పెండ్ చేయాలి

నాగారం : టీఎస్‌పీఎస్సీ ప్రశ్న ప్రతాలను లీక్ చేయడంలో ప్రమేయం ఉన్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కన్నెబోయిన రాముయాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల జీవితాలతో టీఎస్‌పీఎస్సీ అధికారులు చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ఉద్యోగాలను భర్తీ చేయడంతో టీఎస్‌పీఎస్సీ విఫలమైందని తెలిపారు. ప్రశ్నపత్రాల లీకేజీకు బాధ్యత వహిస్తూ టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జానార్దన్‌రెడ్డి రాజీనామా చేయాలన్నారు.

కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దుచేయాలని ధర్నా



ధర్నా చేస్తున్న నాయకులు

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరులోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో కుళ్లిపోయిన పండ్లను పంపిణీ చేయడమే కాకుండా అసభ్యంగా మాట్లాడుతున్న కాంట్రాక్టర్, అధికార పార్టీ నాయకుడు కొణతం శ్రీనివాస్‌రెడ్డి లైసెన్స్‌ను వెంటనే రద్దు చేయాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పోలేబోయిన కిరణ్ మాట్లాడారు. విద్యార్థులకు కుళ్లిపోయిన అరటి పండ్లు తెచ్చారని, ఇదే విషయమై కాంట్రాక్టర్‌ను అడిగితే కేసీఆర్ రూ.30 ఇస్తున్నాడని, ఎక్కువ చెల్లించాలని ధర్నా చేయాలని దురుసుగా మాట్లాడారని తెలిపారు. దమ్ముంటే మంత్రి దగ్గర, కలెక్టర్ దగ్గర ధర్నా చేయాలని ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. తక్షణమే శ్రీనివాస్‌రెడ్డి లైసెన్స్ రద్దు చేయాలని, లేకుంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు జలగం సుమంత్, నాయకులు చిత్తలూరి గోపి, వేణు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సౌడమ్మ ఆలయంలో సంకినేని పూజలు

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరు మండల కేంద్రంలో రెండు రోజులుగా జరుగుతున్న శ్రీ సౌడమ్మ తల్లి జాతరలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు పాల్గొని మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పందిరి రాంరెడ్డి, పందిరి మాధవరెడ్డి, సంధ్యాల సైదులు, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

ప్రభుత్వ పథకాలపై కళాజాతా



తొట్టిబావితండాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సారథి కళాకారులు

అర్వపల్లి : రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై మంగళవారం పర్సాయపల్లి గ్రామపంచాయతీ ఆవాసం తొట్టిబావి తండాలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆట, పాట, మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు, కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, రాములు, ఉపేందర్, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

తిరుమలగిరి : ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తిరుమల సహకార జూనియర్ కళాశాల, అనంతారం తెలంగాణ మోడల్ స్కూల్‌లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ వేముల బాలరాజు తెలిపారు. తెలంగాణ మోడల్ స్కూల్‌లో మొదటి సంవత్సరం విద్యార్థులు 284 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 325 మంది, తిరుమల సహకార జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు 139 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 138 మంది పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన పేర్కొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో నేటి నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ శ్యామలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, గిరిజన గురుకుల పాఠశాల, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 496, సెకండియర్‌లో 574 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు. ఆమెతో చీఫ్ సూపరింటెండెంట్‌లు ప్రభాకర్‌రెడ్డి, దుర్గాభవాని, డీఓ గుండగాని శ్రీనివాస్, సతీష్, లింగయ్య, కస్టోడియన్ కావలి కార్తీక్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



తిరుమలగిరి : అనంతారం మోడల్ స్కూల్‌లో నంబర్లు వేస్తున్న ఇన్విజిలేటర్లు



తుంగతుర్తిలోని ఆర్పీఆర్పీ పాఠశాలలో హాల్‌టికెట్ నంబర్లు వేస్తున్న అధికారులు

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కోదాడరూరల్ : కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మీపురంలో ఉపాధి హామీ నిధులు రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఎంపీపీ చింత కవితారాధారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విడతల వారీగా ప్రాధాన్యతను బట్టి అన్ని గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రైయినేజీలు నిర్మించుకుందామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పాముల మస్తాన్, ఉపసర్పంచ్ అన్నెం బుచ్చమ్మ, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు అన్నెం పెద్ద అంజిరెడ్డి, యూత్ అధ్యక్షుడు అన్నెం వెంకట్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

క్షయరహిత సమాజం నిర్మిద్దాం

అనంతగిరి : క్షయరహిత సమాజాన్ని నిర్మిద్దామని జిల్లా అసంక్రమిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని ఖానాపురంలో నిర్వహించిన టీబీ రహిత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల వైద్యాధికారి డా.రంజిత్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్, సైదమ్మ, కృష్ణవేణి, ఉపేందర్, యాతాకుల మధుబాబు, ఉమారాణి, కళ్యాణి, సువార్త, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం



అర్వపల్లి పాఠశాలలో స్వపరిపాలన వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



ఆత్మకూర్ (ఎస్) : భజనతండాలో..



తిరుమలగిరి : గుండెపురిలో..



పెన్‌పహాడ్ : అనంతారంలో..

అర్వపల్లి : అర్వపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. డీఈఓగా ఎం. శ్రావణి, ఎంఈఓగా వరుణ్‌తేజ, హెచ్‌ఎంగా కట్టెల శ్రీజ, ఉపాధ్యాయులుగా కె. సిరి, ప్రేమగీతం, సుదీక్ష, రేష్మ, హారిక, శివమణి, కార్తీక్, లావణ్య, చరణ్‌తేజ అలరించారు. ప్రతిభ కనబర్చినవారికి ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం. యాకలక్ష్మి, ఉపాధ్యాయులు వైవీరావు, కుంభం రేణుక, డి. బాలాజీ, ఎస్ఎంసీ చైర్మన్ కట్టెల మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని కందగట్ల ఆవాస ప్రాంతమైన భజనతండాలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా అలరించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ యాదవేంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కడపర్తి శ్రీనివాస నాయుడు, అంగన్వాడీ టీచర్ సైదమ్మ, వార్డు మెంబర్ దేవుజ, జలందర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : గుండెపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులు, ఉపాధ్యాయుల వేషధారణల్లో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.సోమయ్య, ఉపాధ్యాయులు లక్ష్మణ్, ఆనంద్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : అనంతారం గ్రామంలోని శ్రీ అరబిందోమాత ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ షేక్ మస్తాన్, ఉపాధ్యాయులు లింగయ్య, స్వప్న, జాన్‌బీ, నరసింహ, స్వరూప, సైదమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి



పాదయాత్ర చేస్తున్న పటేల్ రమేష్ రెడ్డి

చివ్వెంల : తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలనకు చరమ గీతం పాడాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం రామకోటి తండాలో నిర్వహించిన పాదయాత్రలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తండాలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నామా ప్రవీణ్, గోదాల రంగారెడ్డి, వెలుగు వెంకన్న, గండికోట లక్ష్మయ్య, కొండ వెంకన్న, పరూఖ్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్ రెడ్డి

చివ్వెంల : విద్యార్థులు క్రమ శిక్షణ, పట్టుదలతో చదివి భావిపౌరులుగా ఎదగాలని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన దుస్తులను మంగళవారం మండల కేంద్రంలోని మినీ గురుకుల గిరిజన బాలికల పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం ఏర్పాటు

భానుపురి : పట్టణ పరిధిలోని ఎస్ఆర్ఎన్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం 13 కార్మిక సంఘాలు ఏకమై భానుపురి భవన నిర్మాణ కార్మికుల సంఘంగా ఏర్పడ్డాయి. ఈ సందర్భంగా సుతారి మేస్త్రీసంఘం, ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ల సంఘం, ప్లంబర్ల సంఘం, మార్బుల్ అండ్ టైల్స్ సంఘం, మట్టి పనుల సంఘం, రాడ్ బైండింగ్ సంఘం, కార్పెంటర్స్ సంఘం, పీఓపీ సంఘం, పెయింటర్స్ సంఘం, సెంట్రింగ్ వర్కర్స్ సంఘాలు, హౌస్ వెల్డింగ్, ఇంజనీరింగ్ వర్కర్లు ఏకమై కమిటీని నియమించుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన పుట్ట కిషోర్ మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులందరూ ఏకమై ఒకే సంఘంగా ఏర్పడటం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో పెయింటర్స్ సంఘం అధ్యక్షుడు పేరాల వెంకన్న, ఎలక్ట్రీషియన్ల సంఘం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని వెంకన్న, ఇరుగు సంజీవ, ప్లంబర్ల సంఘం అధ్యక్షుడు చినగాని గోవర్ధన్, మార్బుల్ అండ్ గ్రానైట్ అధ్యక్షుడు దుబ్బ ప్రేమ్, టైల్స్ సంఘం అధ్యక్షుడు బొట్టు శ్రీను, మట్టి పని వారి సంఘం అధ్యక్షుడు కొంచెం వెంకటేష్, రాడ్ బైండింగ్ సంఘం అధ్యక్షుడు దాసరి నగేష్, సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడు నిమ్మల వెంకన్న, రఫీ, పీఓపీ యూనియన్ అధ్యక్షుడు బొల్లికొండ వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన సంఘం నాయకులు

రాజకీయ లబ్ధి కోసమే దళితబంధుపై ఆరోపణలు



మాట్లాడుతున్న ఎంపీటీసీ చెరుకు సృజన

తుంగతుర్తి : రాజకీయ లబ్ధి కోసమే ప్రతిపక్షాలు దళితబంధు పథకంపై ఆరోపణలు చేస్తున్నాయని ఎంపీటీసీ చెరుకు సృజనపరమేష్, బీఆర్‌ఎస్ మండల నాయకుడు తడకమళ్ల రవికుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వారు వేరు, వేరుగా విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బొంకూరి మధు, మహేష్, సమ్మయ్య, మల్లేష్, సాయిరాం, కిరణ్, సాయి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి పంచమ వార్షికోత్సవం

కోదాడఅర్బన్ : సంస్కృతి, సంప్రదాయాలను కాపాడి భావితరాలను అందించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. కోదాడ పట్టణంలో బొడ్రాయి పంచమ వార్షికోత్సవాన్ని మంగళవారం కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి జలాభిషేకం చేశారు. భక్తులు తెల్లవారు జాము నుంచే బొడ్రాయి వద్దకు చేరుకుని రాగి బిందెలతో అమ్మవారికి జలాభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి బోనాలు సమర్పించారు. అలాగే మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీషాలక్ష్మీనారాయణ దంపతులు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఎంపీపీ చింతా కవితా రాధారెడ్డిలు వేర్వేరుగా పాల్గొని అమ్మవారికి జలాభిషేకాలు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్ ఆవుల రామారావు, మున్సిపల్ వైస్ చెర్‌పర్సన్ వెంపటి పద్మ, వెంకటనారాయణ, పయిడిమర్రి సత్యబాబు, నీలా సత్యనారాయణ, రామినేని శ్రీనివాసరావు, చందు నాగేశ్వరరావు, పుల్లయ్య, నాగయ్య, మురళి పాల్గొన్నారు.



బొడ్రాయికి జలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే

ఆలయంలో అన్నదానం

కోదాడఅర్బన్ : పట్టణంలోని వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఇటీవల ప్రతిష్ఠించిన అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి పంచామృతాభిషేకాలతో పాటు ఆకు పూజ, పుష్పాలంకరణ నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు.